క్లుప్తంగా

బాల్య వివాహాలపై అవగాహన

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం, ఈమని గ్రామంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.భవాని మాట్లాడుతూ అమ్మాయికి 18, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయరాదని, ఒకవేళ అలా వివాహం చేసినట్లయితే శిక్షార్హులు అవుతారని వివరించారు. అనంతరం బాల్యవివాహాలపై తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. మహిళా పోలీస్ కె.మేఘన సాయి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.జయ, సీహెచ్.నాగమణి, పి.గిరివరలక్ష్మి, ఎస్. సునీత, ఎస్. మీనాకుమారి, పి.రమణమ్మ, ఎస్.రాధ, ఆశ కార్యకర్తలు పి. మాధవి తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై ర్యాలీ

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం ఈమని గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డెంగీ నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని వైద్యాధికారి అంగిరేకుల శ్రీవల్లి ప్రారంభించారు. తెనాలి ఇన్‌చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, ఆయుష్ డాక్టర్ బాలకృష్ణ, పబ్లిక్ హెల్త్ నర్స్ కె.వందనాదేవి, ఎంపీహెచ్ఎస్ ఎం.వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాసరావు, జె.రామారావు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం

తాడేపల్లిరూరల్: నగర పాలక సంస్థ పరిధిలోని 6వ వార్డులో పైపులైన్ల నిర్మాణంలో అలసత్వం వల్ల ప్రజలు తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని సామాజిక మాధ్యమాల్లో కథనాలు వెలువడ్డాయి. స్పందించిన ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) వెంటనే సమస్యను పరిష్కరించాలంటూ కమిషనర్ శారదాదేవికి సూచించారు. కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి 6వ వార్డులో ఉన్న పైపులైన్లను పరిశీలించారు. రెండు రోజుల్లో పైపులైను నిర్మాణం పూర్తిచేసి సురక్షిత నీటిని అందజేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం పట్టణ అధ్యక్షుడు ముదిగొండ ప్రకాష్, 6వ వార్డు మాజీ కౌన్సిలర్ వి.లక్ష్మీరోజా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఫిరంగిపురం: రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. ఫిరంగిపురం ప్రధాన రహదారిపై ఫ్లెక్సిబుల్ డెలినేటర్స్ ఏర్పాటు పనులను శనివారం ఆయన పరిశీలించారు.

జగనన్న సురక్షతో ప్రతి ఇంటా సంక్షేమం

- వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్
- మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో సురక్ష ప్రారంభం



జగనన్న సురక్ష పథకంలో భాగంగా మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న కత్తెర సురేష్‌కుమార్

వెంకటపాలెం(తాడికొండ): జగనన్న సురక్ష పథకంతో ప్రతి ఇంటా సంక్షేమం వెల్లివిరుస్తుందని వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తుళ్లూరు మండలం వెంకటపాలెం, తాడికొండ మండలం పాములపాడు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే వరకు పేదల జపం చేసి అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం హామీలు గాలికొదిలేసి సొంత పార్టీ నాయకులకు పెద్దపీట వేసి పేదలను ఇబ్బందులకు గురిచేశాయన్నారు. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేర్చి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా పేరు తెచ్చుకున్నాడన్నారు. ఇంకా ఎవరైనా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలకు అర్హత లేకుంటే వారికి ఇంటి వద్దకే వెళ్లి అధికారులు, ప్రజాప్రతినిధులు దగ్గరుండి మరీ అర్హత కల్పించి సంక్షేమం అందించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తుళ్లూరు మండల నాయకులు కొప్పుల శేషగిరిరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బండి ప్రసాద్, పాములపాడు గ్రామ సర్పంచ్ బిక్కి శివరామకృష్ణ, ఎంపీడీవో బి శివనారాయణ, తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు, ఈవోఆర్డీలు నాగానంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

మంగళగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం కింద 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నారని, ప్రభుత్వం అందించే ధ్రువీకరణ పత్రాలకు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని తహసీల్దార్ జీవీ రామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం నిడమర్రులో జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ ముఖ్య అతిథిగా హాజరై అర్జీదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఇందుకోసం ఆయా సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వలంటీర్లు వారి క్లస్టర్లలోని ప్రజల వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరించి దరఖాస్తుదారులకు టోకెన్ అందజేయాలన్నారు. టోకెన్‌ను ఆ సచివాలయ పరిధిలో జరిగే జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులో సిబ్బందికి అందజేస్తే వెంటనే ధ్రువీకరణ పత్రం ఉచితంగా అందజేస్తారన్నారు. అందులో భాగంగా నిడమర్రు ఒకటో సచివాలయంలో 349 దరఖాస్తులు రాగా 333 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశామని, నిడమర్రు రెండవ సచివాలయంలో 350 దరఖాస్తులు రాగా 348 మందికి వారు కోరుకున్న ధ్రువీకరణ పత్రాలు అందజేశామన్నారు. సాంకేతిక కారణాల వల్ల మిగిలిన దరఖాస్తులను త్వరలో పరిష్కరిస్తామని, కొన్ని దరఖాస్తులకు సరైన ఆధారాలు లేకపోవడంతో రిజెక్ట్ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డీఈ కృష్ణారెడ్డి, రెవెన్యూ ఆర్ఐ సాంబశివరావు, మున్సిపల్ ఆర్ఐ యశోదరావు, విద్యుత్‌శాఖ ఏఈ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ తాడికొండనియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని వరగాని గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి సచివాలయ అధికారుల బృందం వెళ్లి ఇప్పటివరకు ఏఏ పథకాలు అందాయి, అర్హత ఉండి కూడా అందని పథకాలు వివరాలు అడిగి తెలుసుకుని అర్హులకు పథకాలు మంజూరుకు అధికారులు ప్రణాళికల జాబితాలో నమోదు చేశారు. గ్రామ సర్పంచ్ వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, సానికొమ్ము యల్లమందారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాసర్ వలి అబ్బాస్, ఎంపీడీఓ కె ప్రభాకరరావు, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఏపీఎం విజయభారతి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన



పొన్నెకల్లు(తాడికొండ): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తుందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా అన్నారు. తాడికొండ మండలం పొన్నెకల్లులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. జెడ్పీ నిధులు రూ.10 లక్షలతో కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలపై ఆరా తీసి సమస్యలు అడిగి తెలుసుకొని సత్వర పరిష్కారం చేయాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడారు. సర్పంచ్ నూకతోటి మేరిమ్మ, ఎంపీటీసీ నూతక్కి రాణి, నూకతోటి వెంకటేశ్వర్లు, యార్డు మాజీ వైస్ చైర్మన్ భీమవరపు బ్రహ్మారెడ్డి, తాళ్ల శివనాగరాజు, మాజీ పార్టీ అధ్యక్షుడు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి, కొల్లికొండ వెంకటేశ్వరరావు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ వితరణ

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి అంబేద్కర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ బి.వేణుగోపాలరావు ఆర్థిక సహాయం చేసి, పాఠశాలకు అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసి శనివారం అందజేశారు. ఎంఈఓ జి.సత్యనారాయణమూర్తి మాట్లాడారు. అనంతరం ఎన్ఆర్ఐ వేణుగోపాలరావును సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ధన్వంతరి, ఉపాధ్యాయులు బి.సురేష్‌బాబు, జె.నాగశాంతిశ్రీ, జె.ఇందిరా ప్రియదర్శిని, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీలో ప్రతి శనివారం అన్నదానం

తాడికొండ: వెంకటపాలెంలోని టీటీడీ ఆలయాన్ని శనివారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ సందర్శించారు. ప్రత్యేక దర్శనం అనంతరం డొక్కా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేయాలని భక్తులు అంటున్నారని ఆసక్తి ఉన్న వారు ఆలయ సిబ్బందిని సంప్రదించి అన్నదానంలో పాల్గొనాలన్నారు. వెంకటపాలెం ఆలయంలో కూడా తిరుమలలో జరిగినట్లే ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. డిప్యూటీ ఈఓ. వెంకటయ్య ఉన్నారు.

పోస్టల్ పేరారెడ్డి సేవలు ఎనలేనివి

ఫిరంగిపురం: సబ్ పోస్టుమాస్టర్ కె.పేరారెడ్డి సేవలు ఎనలేనివని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ ప్రాంగణంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రిటైర్ అవుతున్న ఫిరంగిపురం సబ్ పోస్టుమాస్టర్ కె.పేరారెడ్డి అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. వేమవరం గ్రామానికి చెందిన పేరారెడ్డి 1989 బ్యాచ్‌కి చెంది వరంగల్ జిల్లా ఏటూరు నాగారం, జనగాం, నరసరావుపేట, సత్తెనపల్లి, ఫిరంగిపురం వంటి ప్రాంతాల్లో పనిచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో చిలుకలూరిపేట సబ్‌డివిజనల్ జోనల్ ఇన్‌స్పెక్టర్ జి.సతీష్, ఎన్‌జీ.బోస్, శ్యామలరాజు, ఎస్ఐ ఎం.లక్ష్మీనారాయణరెడ్డి, కె.చిన్నప్పరెడ్డి, హెచ్ఎం శౌరయ్యలు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

తాడేపల్లిరూరల్: విద్యార్థులు జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలని జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లిలో ఉన్న గీతాంజలి పాఠశాల 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

తాడికొండ: అమ్మఒడి పథకంతో ప్రతి పేదవాడి ఇంటా చదువుల విప్లవం కొనసాగుతుందని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తుళ్లూరు కేవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మ ఒడి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంఈవో గద్దె కోటేశ్వరరావు పాల్గొన్నారు.

217 మందికి వైద్య పరీక్షలు


వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు

తాడేపల్లిరూరల్: ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం నగర పాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి ఎస్టీ కాలనీలో దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు బందెల కిరణ్‌రాజ్ విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దీపక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 217 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బొల్లా హాసిని, డాక్టర్ శ్రీ సత్య హర్షిత, సిబ్బంది, వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు అందజేత

తాడేపల్లిరూరల్: కొలనుకొండ గ్రామానికి చెందిన షేక్ రమీజాకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆర్థిక సహాయాన్ని, నిత్యావసర సరుకులను వైఎస్సార్‌సీపీ నాయకులు నూతక్కి శ్రీనివాసరావు ద్వారా శనివారం అందజేశారు. దుగ్గిరాల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పాలేటి వినయకుమారికి రూ.10వేలు, రామానగర్‌కు చెందిన మురాల తిరుపతిరావు మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేలు వైఎస్సార్‌సీపీ నాయకులు బాణావత్ వెంకటేశ్వర నాయక్ అందజేశారు.